Ministry of Cooperation | सहकारिता मंत्रालय
Government of India | भारत सरकार

# NCCT CO-OP NEWS BULLETIN

www.twitter.com/ncct_institutes | www.facebook.com/ncctandinstitutes | www.youtube.com/ncct_institutes

**Date: 28.03.2024**

| Sr No | Date | Publication | Edition/Language | Page no. | Circulation |
|---|---|---|---|---|---|
| 1. | 27-03-2024 | Sahakara Bhoomi | Andhra Pradesh/ Telugu | 19 | 15000 |
| 2. | 27-03-2024 | Sahakara Bhoomi | Andhra Pradesh/ Telugu | 22 | 15000 |
| 3. | 27-03-2024 | Dainik Chirantan | Bhopal | 5 | 18000 |
| 4. | 27-03-2024 | Abhivyakti express | Bhopal | 2 | 20000 |

| Publication: | Sahkara Bhoomi, Pg 19 | Edition: Andhra Pradesh | Print |
|---|---|---|---|
| Published Date: | March, 2024 | | |

Union Budget 2024 is a Game Changer in Expansion of Cooperative Sector



# సహకార రంగ విస్తరణలో గేమ్ ఛేంజర్ '24-బడ్జెట్!



డా. ఎస్ఎల్ఎన్వీ శ్రీనివాస్,
రాష్ట్ర కోఆర్డినేటర్, ఎన్సీసీటీ
హైదరాబాద్.

'సహకారం ద్వారా ఆర్థిక శ్రేయస్సు' అనే నినాదానికి అనుగుణంగా మధ్యంతర కేంద్ర ప్రభుత్వ బడ్జెట్-2024లో రైతులకు సాధికారత కల్పించేలా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ చేపట్టిన 54 ప్రధాన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు అవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రతిపాదిత 54 విధానపరమైన నిర్ణయాలు, బడ్జెట్ కేటాయింపులు రాబోయే కాలంలో దేశవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, వివిధ సహకార రంగాల్లోని ప్రాథమిక సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా జరిగాయి. ఈ ఆలోచన గ్రామీణ వికాసానికి ఒక కీలక మైలురాయి అవుతుందనటంలో సందేహం లేదు.

**వ్యవస్థాగత అసమానతల తగ్గింపు..**

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో వ్యవస్థాగత అసమానతలు తగ్గించే దృష్టితోనూ కేటాయింపులు జరిగాయి. మహిళలు, అణగారిన వర్గాలు, రైతుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను ప్రభావితం చేసేలా ఆర్థిక వనరులను సమృద్ధిగా కల్పించనున్నారు. గ్రామీణ స్థాయిలో డెయిరీ ప్రాసెసింగ్, బ్రాండ్ విలువను పెంచడం, మార్కెటింగ్, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను పటిష్టం చేయడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ (ఆర్జీఎం), కేంద్రీయ డెయిరీ డెవలప్మెంట్ పథకం (ఎన్పీడీ) వంటి వాటిని బలోపేతం చేయడానికి బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారు.

**మహిళా సాధికారత..**

దేశంలో మహిళా సాధికారతను పూర్తిస్థాయిలో సాధించడం కోసం మహిళా స్వయం సహాయక సంఘాలను 2 కోట్ల నుంచి 3 కోట్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆయా కార్యక్రమాలు, పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా అమలు చేస్తే మహిళల ఆర్థిక స్థితిగతులను ప్రభావితం చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వ్యవసాయం, చేపల పెంపకం, పాడి పరిశ్రమ, ప్రాసెసింగ్, మార్కెటింగ్, వాల్యూ అడిషన్ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత కల్పించడం ద్వారా గ్రామీణ రుణ పరపతి వ్యవస్థను మెరుగుపరచడం, తద్వారా సహకార వ్యవస్థలో బహుళార్థ సేవా కేంద్రాలను అభివృద్ధి చేస్తే గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో అవి కీలకపాత్ర పోషిస్తాయనేది కేంద్రం ఆలోచన. సహకార వ్యవస్థ విస్తరణలో భాగంగా సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ ను విస్తరించడం ద్వారా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను, వాటిపై ఆధారపడి వున్న రైతులను ఆర్థికంగా బలోపేతం చేయుటానికి బడ్జెట్ అవకాశం కల్పిస్తోంది. మరో ముఖ్యమైన అంశం ఆక్వా పార్కుల ఏర్పాటు. మత్స్య సహకార రంగంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈ బడ్జెట్ ద్వారా ఐదు సమీకృత ఆక్వా పార్కుల ఏర్పాటు ప్రతిపాదన మత్స్యకారులకు ఊతమివ్వనుంది.

**సహకార గృహ నిర్మాణ రంగం..**

కేంద్ర ప్రభుత్వ తాజా బడ్జెట్ ద్వారా సహకార గృహ నిర్మాణ రంగంలో అనేక మార్పులు రానున్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన గృహ నిర్మాణానికి సబ్సిడీతో కూడిన రుణాలు అందించనున్నారు.

**సమగ్ర వికాసం తథ్యం..**

గ్రామీణ ఆర్థిక వికాసాన్ని మరింత సమర్థవంతంగా ముందుకు నడిపించడానికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ఒక ప్రధానాంశంగా తీసుకున్నారు. సరికొత్త పరిశోధనలు, నూతన ప్రక్రియల ద్వారా వ్యవసాయ రంగం, గ్రామీణాభివృద్ధి, సహకార వ్యవస్థ ఆధునీకరణ కచ్చితంగా 'గేమ్ చేంజర్' కానున్నాయి!

| Publication: | Sahkara Bhoomi, Pg 22 | Edition: Andhra Pradesh | Print |
|---|---|---|---|
| Published Date: | March, 2024 | | |

The news pertains to the awareness Programme on PACS As Profit Making Centers in Vizianagaram District Andhra Pradesh



## సహకార సంఘాల బలోపేతానికి విస్తృత అవగాహన కార్యక్రమాలు!

**సహకారభూమి ప్రతినిధి**

విజయనగరం: కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ కోఆపరేటివ్ ట్రైనింగ్ (ఎన్.సి.సి.టి హైదరాబాద్) సీనియర్ ఫ్యాకల్టీ, రెండు తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ డా. ఎస్ఎల్ఎన్టీ శ్రీనివాస్ సహకార సంఘాల బలోపేతానికి విజయనగరం జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించారు. "సహకారం ద్వారా సమృద్ధి" అనే కార్యక్రమం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లోనూ వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ఈసందర్భంగా ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మిని కలిశారు. జిల్లాలో చేపట్టిన అవగాహన కార్యక్రమాల వివరాలు ఆమెకు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో సభ్యుల భాగస్వామ్యం, సమర్థత కలిగిన సిబ్బంది, ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత, జవాబుదారీతనం వుండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. జాయింట్ కలెక్టర్ కార్తిక్ పాల్గొన్నారు. ఇదిలావుండగా, విజయనగరం జిల్లాలో కోఆపరేటివ్ సెక్టార్ లో ఏర్పాటు చేసిన జన ఔషధి కేంద్రాలను కూడా డా. ఎస్ఎల్ఎన్టీ శ్రీనివాస్ సందర్శించి, మందులను పరిశీలించారు. ఆయనతో జిల్లా సహకార శాఖాధికారి పి. రమేష్ పాల్గొన్నారు.



విజయనగరం జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మితో చర్చిస్తున్న డా. ఎస్-ఎల్ఎన్టీ శ్రీనివాస్, ఓ జన ఔషధి కేంద్రాన్ని సందర్శించి మందులు పరిశీలిస్తున్న డా. ఎస్ఎల్ఎన్టీ శ్రీనివాస్

| Publication: | Dainik Chirantan, Pg 5 | Edition: Bhopal | Print |
|---|---|---|---|
| Published Date: | March 27, 2024 | | |

# काफी मदद करेगी

**नई दिल्ली।** केंद्रीय सहकारिता मंत्रालय ने मार्च में बहुप्रतीक्षित राष्ट्रीय सहकारी डेटाबेस सहित तीन प्रमुख पहलों की शुरुआत की , जो देश में सहकारी आंदोलन को और मजबूत करने में काफी मदद करेगी। जुलाई, 2021 में अपनी स्थापना के बाद से, सहकारिता मंत्रालय ने सहकार - से - समृद्धि के दृष्टिकोण को साकार करने और देश में प्राथमिक से शीर्ष स्तर की सहकारी समितियों तक सहकारी आंदोलन को मजबूत और गहरा करने के लिए कई पहल किए हैं। शुरुआत से ही, मंत्रालय ने अंतराल को पाटने, सहकारी समितियों का विस्तार करने, टर्नओवर और मुनाफा बढ़ाने और उन्हें किसानों तक पहुंचाने के उद्देश्य से गतिविधियों की पहचान की है। देश में 8 लाख से अधिक पंजीकृत समितियां हैं, जिनसे 30 करोड़ से अधिक नागरिक जुड़े हुए हैं। गत 13 मार्च को, मंत्री शाह ने नई दिल्ली में तीन बहुराज्यीय सहकारी समितियों- भारतीय बीज सहकारी समिति लिमिटेड , नेशनल कोऑपरेटिव ऑर्गेनिक्स लिमिटेड और नेशनल कोऑपरेटिव एक्सपोर्ट लिमिटेड के नए कार्यालय भवन का उद्घाटन किया।


| Publication: | Abhivyakti Express, Pg 2 | Edition: Bhopal | Print |
| --- | --- | --- | --- |
| Published Date: | March 27, 2024 | | |


# सहकारिता मंत्रालय ने सहकारी आंदोलन को बढ़ावा देने के लिए मार्च में 3 प्रमुख पहल शुरू किए

केंद्रीय सहकारिता मंत्रालय ने मार्च में बहुप्रतीक्षित राष्ट्रीय सहकारी डेटाबेस सहित तीन प्रमुख पहलों की शुरुआत की, जो देश में सहकारी आंदोलन को और मजबूत करने में काफी मदद करेगी।

जुलाई, 2021 में अपनी स्थापना के बाद से, सहकारिता मंत्रालय ने सहकार-से-समृद्धि के दृष्टिकोण को साकार करने और देश में प्राथमिक से शीर्ष स्तर की सहकारी समितियों तक सहकारी आंदोलन को मजबूत और गहरा करने के लिए कई पहल किए हैं। शुरुआत से ही, मंत्रालय ने अंतराल को पाटने, सहकारी समितियों का विस्तार करने, टर्नओवर और मुनाफा बढ़ाने और उन्हें किसानों तक पहुंचाने के उद्देश्य से गतिविधियों की पहचान की है। 8 मार्च को गृह मंत्री और सहकारिता मंत्री अमित शाह ने राष्ट्रीय राजधानी में राष्ट्रीय सहकारी डेटाबेस पोर्टल का लोकार्पण और 'राष्ट्रीय सहकारी डेटाबेस 2023ः एक रिपोर्ट' का विमोचन किया। अब सहकारी क्षेत्र के बारे में सारी जानकारी बस एक क्लिक पर उपलब्ध है। सहकारी क्षेत्र में विस्तार, विकास और वितरण सुनिश्चित करने के लिए डेटाबेस एक प्रमुख कदम है। यह कम्पास की तरह सहकारी क्षेत्र के विकास को दिशा देगा. गृह मंत्री और सहकारिता मंत्री अमित शाह ने इस महीने की शुरुआत में डेटाबेस लॉन्च करते हुए कहा था कि राष्ट्रीय डेटाबेस देशभर में कहाँ सहकारी समितियां कम हैं, उस गैप की पहचान कर सहकारिता के विस्तार में मददगार साबित होगा। देश में 8 लाख से अधिक पंजीकृत समितियां हैं, जिनसे 30 करोड़ से अधिक नागरिक जुड़े हुए हैं। 13 मार्च को, मंत्री शाह ने नई दिल्ली में तीन बहुराज्यीय सहकारी समितियों- भारतीय बीज सहकारी समिति लिमिटेड (BBSSL), नेशनल कोऑपरेटिव ऑर्गेनिक्स लिमिटेड (NCOL) और नेशनल कोऑपरेटिव एक्सपोर्ट लिमिटेड (NCEL) के नए कार्यालय भवन का उद्घाटन किया।

# LOCATIONS OF NCCT INSTITUTES





**NATIONAL COUNCIL FOR COOPERATIVE TRAINING**

(AN AUTONOMOUS SOCIETY PROMOTED BY MINISTRY OF COOPERATION, GOVERNMENT OF INDIA)

3, Siri Institutional Area (3rd Floor), August Kranti Marg, New Delhi-110016

011-41096510 secy-ncct@gov.in www.ncct.ac.in